T/AP/2024/0929/688/1180


G.Rajesh
CMD, INB MEDIA GROUP

# INB TIMES

తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper




ప్రచురణ: , తెలంగాణ | సంపుటి : 03 | సంచిక : 245 | ఎడిటర్ : జి.రాజేష్ | సోమవారం 02 మార్చి 2026 | పేజీలు : 6 | వెల రూ. 4.00



## సోషల్ మీడియాలో తనపై డీప్‌ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం చేస్తున్నారని వెల్లడి

- టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర జరుగుతోందని ఆరోపణ
- దీని వెనుక వైసీపీ నేతలు ఉన్నారని ఆగ్రహం
- సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడి

2లో

## బీహార్ సీఎం నితీశ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

- 76వ పుట్టినరోజు సందర్భంగా విషెస్ తెలిపిన ఏపీ సీఎం
- ఎక్స్ వేదికగా తన సందేశాన్ని పోస్ట్ చేసిన చంద్రబాబు
- ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్ష



2లో

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

### సీఎం చంద్రబాబు

- విజయవాడలో
- మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్
- జస్టిస్ సిటీలో అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పిస్తామన్న సీఎం
- న్యాయ వ్యవస్థకు అవసరమైన భూములు ఇచ్చేందుకు సిద్ధమని ప్రకటన
- అమరావతిని బ్లూ గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా తీర్చిదిద్దుతున్నామని వెల్లడి




అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**
అమరావతిలో నిర్మిస్తున్న జస్టిస్ సిటీని దేశంలోనే అత్యుత్తమ మోడల్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడ వేదికగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ అథార్టీ ఆధ్వర్యంలో 'మధ్యవర్తిత్వం'పై జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో ఆయన పాల్గొన్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ బలోపేతానికి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటిం చారు.రాజధాని నిర్మాణంలో

మిగతా 2లో

# ఖమేనీ హత్య....


- హైదరాబాదులో నల్ల దుస్తులు ధరించి రోడ్డెక్కిన షియా ముస్లింలు
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యపై హైదరాబాద్‌లో నిరసనలు
- అమెరికా, ఇజ్రాయెల్ దాడులను ఖండిస్తూ భారీ ర్యాలీ
- ఖమేనీ మృతికి సంతాపంగా ఇరాన్ కాన్సులేట్ వద్ద జెండా అవనతం
- ముందస్తు జాగ్రత్తగా పాతబస్తీలో పోలీసుల భారీ బందోబస్తు





హైదరాబాదు, **ఐఎన్‌బిటైమ్స్**
అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంపై హైదరాబాద్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం పాతబస్తీలోని షియా ముస్లింలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ఖమేనీ మరణవార్త ధృవీకరణ కావడంతో పాతబస్తీలోని షియా ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. పురానీ హవేలీ, నూర్ ఖాన్ బజార్, దారుల్షా తదితర ప్రాంతాల్లో నల్ల దుస్తులు ధరించి, చేతిలో ఖమేనీ ఫొటోలు పట్టుకుని ర్యాలీలు నిర్వహించారు. తంజీమ్-ఎ-జాఫరీ సంస్థ పిలుపు మేరకు పురానీ హవేలీలోని మజార్-ఎ-ఇబ్నే-ఖతూన్ నుంచి భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న పలువురు కంటతడి పెడుతూ నినాదాలు చేశారు.

- మిగతా 2లో పేజీలో



## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్...


- వందల సంఖ్యలో దొరికిపోయారు
- వారాంతపు స్పెషల్ డ్రైవ్‌లో 787 మంది మందుబాబులు పట్టివేత
- హైదరాబాద్ లిమిట్స్‌లో 506, సైబరాబాద్‌లో 281 కేసులు నమోదు

పట్టుబడిన వారిలో అత్యధికంగా బైక్ రైడర్లే ఉన్నట్టు వెల్లడి
ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత కింద పదేళ్ల జైలు
రోడ్డు భద్రతే లక్ష్యంగా హైదరాబాద్, స్పెషల్ డ్రైవ్‌లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు.

# మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

- ఢిల్లీకి రాగానే అత్యవసరంగా సమావేశం కానున్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సీసీఎస్ భేటీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి వార్తలతో పెరిగిన ఆందోళన
- గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతపై ప్రధానంగా చర్చ
- రక్షణ, హోం, విదేశాంగ, ఆర్థిక మంత్రులతో కీలక సమీక్ష

మిగతా 2లో



న్యూఢిల్లీ, **ఐఎన్‌బిటైమ్స్** రెండు రోజుల రాష్ట్రాల పర్యటన ముగిం చుకుని ఢిల్లీకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి అత్యవసర సమా వేశం నిర్వహించను న్నారు. పశ్చిమా సియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్న నేప థ్యంలో.. దేశ అత్యున్నత నిర్ణయాక వ్యవ స్థ అయిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఎస్)తో ఆయన భేటీ కానున్నారు.

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు చేయడం, ఇదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించడంతో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ పరిణామాల దృష్ట్యా భారత్ అప్రమత్తమైంది. రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, పుదుచ్చేరి పర్యటనలు ముగించుకుని రాత్రి 9:30 గంటల సమయంలో ప్రధాని ఢిల్లీ చేరుకుంటారు. వచ్చిన వెంటనే రక్షణ,

మిగతా 2లో

## అమరావతిలో హైకోర్టు గెస్ట్ హౌస్‌కు శంకుస్థాపన, జడ్జిల క్వార్టర్స్ ప్రారంభం..

- హాజరైన సీజేఐ సూర్యకాంత్, సీఎం చంద్రబాబు
- అమరావతిలో హైకోర్టు అతిథి గృహానికి శంకుస్థాపన
- హైకోర్టు న్యాయమూర్తుల నివాస సముదాయాల ప్రారంభోత్సవం
- కార్యక్రమంలో పాల్గొన్న సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సీఎం చంద్రబాబు



అమరావతి, **ఐఎన్‌బిటైమ్స్**
తిరుమల శ్రీవారిని దర్శించుకుని అమరావతి చేరుకున్న సీజేఐఏపీ రాజధాని అమరావతిలో న్యాయ వ్యవస్థకు సంబంధించిన కీలక మౌలిక వసతుల కల్పన దిశగా మరో అడుగు పడింది. అమరావతిలో నూతనంగా నిర్మించనున్న ఏపీ హైకోర్టు అతిథి గృహానికి (గెస్ట్ హౌస్) శంకుస్థాపన, అలాగే హైకోర్టు



## ఖమేనీ హత్య హేయమైన చర్య

- ప్రియాంక గాంధీ
- ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించిన ప్రియాంక గాంధీ
- పజాస్వామ్య దేశాల తీరు హేయమంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం
- మహాత్మా గాంధీ సూక్తులను గుర్తు చేస్తూ శాంతి ఆవశ్యకతపై ట్వీట్
- గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయులను రక్షించాలని మోదీకి డిమాండ్

- మిగతా 2లో పేజీలో

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper
సోమవారం 2- 03- 2026

# దేశానికే ఆదర్శంగా అమరావతి జస్టిస్ సిటీ

(మొదటి పేజి (తరువాయి)

భాగంగా జస్టిస్ సిటీలో న్యాయ వ్యవస్థకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చంద్రబాబు వివరించారు. ముఖ్యంగా జుడిషియల్ అకాడమీ, లీగల్ సర్వీసెస్ అథార్టీ, మీడియేషన్ సెంటర్, ఇంటర్నేషనల్ లా యూనివర్శిటీ, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక విభాగాలన్నింటినీ ఒకే చోట ఇంటిగ్రేట్ చేస్తూ.. బెస్ట్ జుడిషయల్ సిటీని నిర్మిస్తామని తెలిపారు ఈ బృహత్తర కార్యానికి సీజేఐ సహకారం కావాలని ఆయన కోరారు. అమరావతిలో 'నేషనల్ జుడిషియల్ అకాడమీ' ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన భూములు ఇవ్వడానికి, పూర్తి సహకారం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీజేఐకి విజ్ఞప్తి చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకునే సంప్రదాయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. తన తండ్రి కూడా గ్రామంలో పెద్దరికం వహించి, మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో సమస్యలను పరిష్కరించారని తెలిపారు. కోర్టుల్లో కేసుల భారాన్ని తగ్గించేందుకు మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా మధ్యవర్తిత్వంతో కేసులను పరిష్కరిస్తే రూ. 10 వేలు, ఒకవేళ కేసులు



పరిష్కారం కాకపోయినా రూ. 3 వేలు ప్రోత్సాహకంగా ఇస్తామని ప్రకటించారు. సత్వర న్యాయం అందడం వల్ల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో, ప్రజల అవసరాలకు అనుగుణంగా అమరావతిని తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 29,000 మందికి పైగా రైతులు స్వచ్ఛందంగా భూములిచ్చారని, వారి త్యాగంతోనే ఈ నిర్మాణం సాధ్యమవుతోందన్నారు. పర్యావరణ హితంగా, ఆర్థికంగా బలమైన



రాజధానిగా ఉండాలనే లక్ష్యంతో.. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన బ్లూ-గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు.అంతకు ముందు సదస్సుకు విచ్చేసిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ కు సీఎం చంద్రబాబు, ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తనపై డీప్‌ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం చేస్తున్నారని వెల్లడి

తిరుమల,తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. కొందరు తన ప్రతిష్ఠకు భంగం కలిగించేందుకు నకిలీ డీప్‌ఫేక్ వీడియోలను సృష్టించి వ్యాప్తి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏఐ సాంకేతికతను ఉపయోగించి తన రూపాన్ని అనుకరిస్తూ వీడియోలు తయారు చేసి, తనను వ్యక్తిగతంగా అప్రతిష్ట పాలుచేసేందుకు కుట్ర పన్నుతున్నారని తెలిపారు.ఈ మేరకు బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. "ఈ కంటెంట్ మొత్తం అసత్యమైనది,వక్రీకరించినది. టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు పన్నిన పథకం ఇది. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉంది. వైసీపీకి చెందిన కొందరు ఈ తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు" అని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంపై చట్ట ప్రకారం ముందుకెళతానని స్పష్టం చేశారు.

ఈ దుష్ప్రచారం వెనుక ఉన్న కుట్రను తేల్చాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ టీటీడీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న వ్యక్తులను, దుష్ట శక్తులను వదిలే ప్రసక్తే లేదని బీఆర్ నాయుడు హెచ్చరించారు. దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన తేల్చి చెప్పారు.కాగా, వైసీపీ తన సోషల్ మీడియా ఖాతాలో ఇవాళ కొన్ని వీడియోలను పంచుకుంది. ఈ వీడియోలపైనే బీఆర్ నాయుడు తీవ్రంగా స్పందించారు.

## ఖమేనీ హత్య హేయమైన చర్య

న్యూఢిల్లీ, లేపాక్షి టైమ్స్:
వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హత్యను తీవ్రంగా ఖండించారు. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఖమేనీ మరణించడం, అనంతరం పశ్చిమ ఆసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ఆమె ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది యుద్ధం కాదని, శాంతి అని ఆమె స్పష్టం చేశారు."కన్నుకు కన్ను సిద్ధాంతం ప్రపంచాన్ని గుడ్డిది చేస్తుంది" అన్న మహాత్మా గాంధీ మాటలను ప్రియాంక ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజాస్వామ్య దేశాలకు నాయకత్వం వహిస్తున్నామని చెప్పుకునే వారు, ఒక సార్వభౌమ దేశాధినేతను ఇలా లక్ష్యంగా చేసుకుని హత్య చేయడం, వేలాది మంది అమాయకుల ప్రాణాలు తీయడం అత్యంత హేయమైన చర్య అని ఆమె మండిపడ్డారు. దీనికి వారు ఏ కారణం చెప్పినా సమర్థనీయం కాదన్నారు. అనేక దేశాలు ఇప్పుడు ఈ ఘర్షణలోకి లాగబడటం విషాదకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీపై కూడా ఆమె పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్ ప్రధాని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ముందు సాగిలపడిన మన ప్రధాని మోదీ, కనీసం ఇప్పుడైనా యుద్ధ ప్రభావిత దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు.మరోవైపు, ఖమేనీ హత్య తర్వాత పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇరాన్ ప్రతీకార దాడులతో బహ్రెయిన్, కువైట్, దుబాయ్, దోహా, రియాద్ నగరాల్లో పేలుళ్లు వినిపించాయి. యూఏఈ తన గగనతలాన్ని మూసివేయడంతో, అనేక మంది భారతీయులు విమానాశ్రయాల్లో చిక్కుకుపోయారు. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించాలని భారత్ అడ్వైజరీలు జారీ చేసింది.

## అమరావతిలో హైకోర్టు గెస్ట్ హౌస్‌కు శంకుస్థాపన, జడ్జిల క్వార్టర్స్ ప్రారంభం..



న్యాయమూర్తుల కోసం నిర్మించిన నివాస సముదాయాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ గారు, ఇతర హైకోర్టు న్యాయమూర్తులు ఈ వేడుకలో పాలుపంచు కున్నారు. జడ్జిల కోసం అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నివాస సముదాయాలను ఈ సందర్భంగా సీజేఐ ప్రారంభించారు. అనంతరం హైకోర్టు గెస్ట్ హౌస్ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.అంతకుముందు, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఇవాళ ఉదయం స్వామివారి సేవలో పాల్గొన్న అనంతరం ఆయన అమరావతికి చేరుకున్నారు. అమరావతిలో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం మరియు హైకోర్టు వర్గాల నుండి ఘనస్వాగతం లభించింది. రాజధానిలో న్యాయమూర్తులకు అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా ఈ నిర్మాణాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్...

హైదరాబాదు, లేపాక్షి టైమ్స్:
పట్టుబడిన వారిలో అత్యధికంగా బైక్ రైడర్లే ఉన్నట్టు వెల్లడి
ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత కింద పదేళ్ల జైలు
రోడ్డు భద్రతే లక్ష్యంగా హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వారాంతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. ఫిబ్రవరి 27, 28 తేదీల్లో చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న మొత్తం 787 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు.హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో మొత్తం 506 మంది పట్టుబడగా.. ఇందులో అత్యధికంగా 401 మంది ద్విచక్ర వాహనదారులే ఉండటం గమనార్హం.
అలాగే 47 మంది ఆటో డ్రైవర్లు, 57 మంది కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ దొరికి పోయారు. . మరోవైపు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో 281 మంది పట్టుబడ్డారు. ఇక్కడ కూడా 224 మంది బైక్ రైడర్లే ఉన్నారు.గత వారం (ఫిబ్రవరి 23-28) కోర్టుల్లో హాజరుపరిచిన వారిలో 13 మందికి జైలు శిక్ష పడగా, 5 మందికి జరిమానాతో పాటు సామాజిక సేవ శిక్ష విధించారు. మిగిలిన 200 మందికి జరిమానాలు విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌పై జీరో టోలరెన్స్ ఉంటుందని జాయింట్ సీపీ స్పష్టం చేశారు. ఎవరైనా మద్యం మత్తులో వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే.. కొత్త చట్టం ప్రకారం భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 105 కింద పదేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని సైబరాబాద్ పోలీసులు తీవ్రంగా హెచ్చరించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.

## బీహార్ సీఎం నితీశ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

అమరావతి,బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నితీశ్ కుమార్ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని చంద్రబాబు ఆదివారం ఉదయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన సందేశాన్ని పంచుకున్నారు. 'బీహార్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నితీశ్ కుమార్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీరు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ప్రజాసేవలో దీర్ఘకాలం కొనసాగాలి' అని చంద్రబాబు తన పోస్టులో ఆకాంక్షించారు. భారత రాజకీయాల్లో అత్యంత అనుభవజ్ఞులైన నాయకుల్లో నితీశ్ ఒకరని, బీహార్ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు.

## మధ్యప్రాచ్యం ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ అత్యవసర సమావేశం

హోం, విదేశాంగ, ఆర్థిక శాఖ మంత్రులతో కూడిన సీసీఎస్ బృందంతో సమావేశమవుతారు.ఈ అత్యవసర భేటీలో ప్రధానంగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, భారత్‌పై వాటి ప్రభావం గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా యూఏఈ, ఇతర గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రత, ఇంధన భద్రత (చమురు ధరలు), సముద్ర వాణిజ్య మార్గాల రక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించనున్నారు. అవసరమైతే భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు (ఎవాక్యుయేషన్) తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపైనా చర్చ జరగనుంది.అంతర్జాతీయంగా పరిస్థితులు వేగంగా మారుతున్న వేళ.. దేశ ప్రయోజనాలను కాపాడేందుకు, వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకునేందుకు మోదీ సర్కార్ ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది.

## ఖమేనీ హత్య...



అణచివేతకు వ్యతిరేకంగా పోరాడినందుకే ఖమేనీని పొట్టనబెట్టుకున్నారని, అగ్రరాజ్యాలకు తలొగ్గని నేతగా ఆయన నిలిచారని షియా మత పెద్దలు కొనియాడారు. ముస్లింల మధ్య ఐక్యత లేకపోవడమే ఈ విషాదానికి దారితీసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు ఖమేనీ మృతికి సంతాప సూచకంగా హైదరాబాద్‌లోని ఇరాన్ కాన్సులేట్ కార్యాలయం వద్ద ఆ దేశ జాతీయ జెండాను అవనతం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పాతబస్తీలో ముందు జాగ్రత్తగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా, శనివారం ఉదయం టెహ్రాన్‌లో తన నివాసంలోనికార్యాలయంలో ఉండగా అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీతో పాటు ఆయన కుమార్తె, అల్లుడు, మనవడు కూడా మృతి చెందారని ఇరాన్ మీడియా వెల్లడించింది.

## సీఎం చంద్రబాబును కలిసిన నూతన సీఎస్ సాయి ప్రసాద్

-నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్



ఉండవల్లి, సీఎం చంద్రబాబుతో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీకొత్త సీఎస్‌కు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి
సీఎంను కలిసిన ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజయానంద్
ఉండవల్లిలో ముఖ్యమంత్రి తో సమావేశమైన ఉన్నతాధికారులు
ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి చంద్రబాబు తో సమావేశమయ్యారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన సీఎస్ సాయి ప్రసాద్‌కు సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాంగానికి అధిపతిగా బాధ్యతలు స్వీకరించినందుకు ఆయనను అభి నందించారు. వీరిద్దరి మధ్య కాసేపు భేటీ జరిగింది.మరోవైపు, ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు చేపట్టిన మరో అధికారి కూడా చంద్రబాబును కలిశారు. సీఎంకు ఎక్స్ ఆఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులైన విజయానంద్ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

## శ్రీ ముత్యాలమ్మ, పోతురాజు స్వామి ద్వితీయ వార్షికోత్సవం

ఐ ఎన్ బి టైమ్స్ కంచికచర్ల మార్చి 1 :
మండలంలోని కీసర గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ, పోతురాజు స్వామి ద్వితీయ వార్షికోత్సవం వేడుకలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వైభోపేతంగా నిర్వహించారు ఆలయ అర్చకులు రాము శర్మ పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు, హోమాలు జరిపించారు గ్రామంలోని మహిళలం దరూ భక్తిశ్రద్ధలతో బోనాలతో మంగళవాద్యాల నడుమ ఊరేగించి అమ్మవారి ఆలయానికి వెళ్లి పసుపు, కుంకుమ,నైవేద్యాలను సమర్పించారు ప్రధానంగా సకాలంలో వర్షాలు కురవాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామంలో ఎటువంటి అంటువ్యా ధులు రాకూడదని అందరూ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని మొక్కుకున్నారు అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నందిగామ శాసన సభ్యురాలు ప్రభుత్వం విప్ తంగిరాల సౌమ్య చేతుల మీదుగా భారీ సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు ముందుగా గ్రామా నిధుల్లో గొర్రె పొట్టేళ్ల బండి కట్టి గ్రామాల్లో ఊరేగించారు ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులుప రిటాల.కోటేశ్వరరావు(రాము),యర్రగొల్ల రామకృష్ణ, మార్కెట్ యాడ్ చైర్మన్ కోగంటి బాబు, ఆకుల శ్రీనివాసరావు, పరిటాల. శ్రీనివాసరావు, సైదేశ్వర్ రావు, యర్రగొల్ల.రామాంజనేయులు,గండేపల్లి సొసైటీ డైరెక్టర్ వేల్పుల వెంకట్రావు, స్థానిక ఎస్సై 2 నాని నరేంద్ర, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమి సభ్యత్వల ద్వారా ప్రజలని జనసేన పార్టీ లోకి ఆహ్వానిద్దాం, తెలంగాణలో పార్టీని బలోపేతం చేదాం : ప్రేమ కుమార్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చిలి1
శనివారం నాడు ఖూనదీ 5 వ ఫేస్ తెలంగాణ జనసేన పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్, సైబరాబాద్ కార్పొరేషన్ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అడక్ కమిటీ సభ్యులు నందగిరి సతీష్,యాడమ రాజేశ్, బొర్రా వెంకట అప్పారావు సైబరాబాద్ కార్పొరేషన్ లోని జనసేన పార్టీ సదక్ కులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సాదక్ కులు పవన్ కళ్యాణ్ ఆశయలను, జనసేన పార్టీ సిదంతలను ప్రజలోకి తీసుకువెళ్ళి క్రియాశీలక ఉద్యమి సభ్యత్వాలు ప్రతి ఒక్కరితో చేయించాలని, ముఖ్యంగా పేద కుటుంబాలతో ఈ యొక్క సభ్యత్వము కచ్చితంగా చేయించాలని, పార్టీ నుంచి వచ్చే ఇన్సూరెన్స్ భవిష్యత్తులో వారికి ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియచేసి వారిని పార్టీ లోకి ఆహ్వానిచ్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కార్పొరేషన్ లోని నియోజకవర్గ నాయకులు, జనసేన పార్టీ సాదక్ లు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం: ఎమ్మార్వో చర్య



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్ పల్లి ప్రతినిధి, మార్చి 1:సర్వే నంబర్ 336లో ఉన్న ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణనీ తొలగించిన ఎమ్మార్వో. నకిలీ నోటరీ పత్రాలతో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వ్యక్తిపై చర్యలు,ఎలా పత్రాలు సంపాదించి, అక్రమ నిర్మాణనికి పాల్పడ్డాడనే అంశంపై విచారణ అవసరం. ప్రభుత్వ భూమిని ఎవరు అమ్మారో, ఎంత మొత్తం తీసుకున్నారో తేలాల్చి ఉంది.రెవెన్యూ ఇన్స్పెక్టర్ అగస్టీన్, సిబ్బంది చర్యలను అభినందిస్తున్నాం. నిర్మాణాలను తొలగించడం కాకుండా, నకిలీ పత్రాలు సృష్టించి అమ్మిన వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలనీ స్థానికులు కోరుకుంటున్నారు, అలాగే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో మన ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుంది:టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 1
శనివారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి కెపిహెచ్బి కాలనీ మూడో పేస్ లోని బతుకమ్మ కుంట ను పరిశీలించారు ఇక్కడ వాకింగ్, స్కేటింగ్, ఓపెన్ జిమ్ కు వచ్చే వారి వాహనాల పార్కింగ్ విషయమై సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో రమేష్ బతుకమ్మ కుంట ను సందర్శించడం జరిగింది మరోవైపు ఎక్కడ టాయిలెట్ సౌకర్యం లేకపోవడంతో ఇక్కడికి వచ్చే వారికి, బయట రహదారులపై వాహనాలు పార్కింగ్ చేయడంతో స్థానికులకు ఇబ్బందికరంగా తయారయింది ఈ మేరకు పార్కును సందర్శించిన రమేష్ వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు వెంటనే వాహనాల పార్కింగ్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఫణీంద్ర, రంగమోహన్, పిడికిటి గోపాల్ చౌదరి, అరవింద్ రెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చీరాల ఒకటవ పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో సాగిన రన్ ఫర్ ర్యాలీ

## సామాజిక చైతన్యమే లక్ష్యమన్న సిఐ సుబ్బారావు

చీరాల మార్చి 01
చీరాల పట్టణ ప్రజల్లో సామాజిక అంశాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఆదివారం ఉదయం నిర్వహించిన రన్ ఫర్ ర్యాలీ ఘనంగా ముగిసి ంది.స్థానిక మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది.
ర్యాలీ ప్రస్థానం మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ సుబ్బారావు ర్యాలీని ప్రారంభించారు.అక్కడి నుంచి బయలుదేరిన ర్యాలీ పేరాల సెంటర్ మీదుగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ప్రయాణించి మార్కెట్ సెంటర్ మీదుగా పోలీస్ స్టేషన్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా పోలీసులు, స్థానిక యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని సామాజిక అంశాలపై నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరిచారు.ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు పై ఈ ర్యాలీలో కేవలం నడక మాత్రమే కాకుండా, సమాజాన్ని పట్టి పీడిస్తున్న పలు సమస్యలపై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల నివారణ పై యువత డ్రగ్స్ వంటి అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.రోడ్డు భద్రత వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు.మహిళలను గౌరవం గా సమాజంలో మహిళల పట్ల గౌరవభా వంతో మెలగాలని, వారి భద్రత అందరి బాధ్యతని నినాదాల ద్వారా చాటిచెప్పారు. ఈ రన్ ఫర్ ర్యాలీ కార్యక్రమం ముగింపులో సిఐ సుబ్బారావు








మాట్లాడుతూ, చీరాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీసు శాఖ ఇటువంటి కార్యక్రమాలను చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ ర్యాలీలో స్థానిక పెద్దలు, చిన్నారులు,స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ ప్రజల సహకారం ఉంటేనే ఏదైనా కార్యక్రమం విజయవంతం అవుతుంది, అని సిఐ సుబ్బారావు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రముఖులు అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

### కూకట్పల్లి నియోజకవర్గంలోని బోయిన్పల్లి డివిజన్లో భారీ రాజకీయ ప్రకంపనలు.




ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, మార్చి 1
బోయిన్పల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ శివానంద్ ఈ రోజు వందలాది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోవడం అలాగే ఆ పార్టీలో అంతర్గత కలహాలు పెరిగి అనిశ్చితి నెలకొనడంతో సరైన నాయకత్వం లేకపోవడం వల్ల నాయకులకు కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం వల్ల దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతుండడం.... కాంగ్రెస్
ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల హృదయాలను గెలుచుకోవడం అలాగే జరుగుతున్న ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూసి పార్టీకి ఆకర్షితులై భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని..... ఇప్పటికే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరచడంలో మొదటి స్థానంలో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, నాగిరెడ్డి, దండు గల యాదగిరి, షేరీ సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, రమేష్,రాజేందర్ ,అస్లాం, అశోక్ ,మల్లికార్జున, శ్రీరాములు,లక్ష్మయ్య, మేకల రమేష్ ,కుక్కల రమేష్, పుష్ప రెడ్డి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలి



ఐ ఎన్ బి టైమ్స్ మైలవరం మార్చి 1:
భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయాలి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి నరసింహారావుభవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అన్ని అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పిల్లి నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఆదివారం ఉదయం మైలవరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు ఎం శ్రీనివాస్ కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ప్రచార కరపత్రం విడుదలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు కు తాళాలు వేసి కార్మికులకు ఒక్క సంక్షేమ ఫలము కూడా ఇవ్వకుండా సంక్షేమ నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వాలు దుర్వినియోగం చేశాయని ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు, గత ప్రభుత్వ హాయములో భవన నిర్మాణ కార్మికుల పోరాటాల సందర్భాల్లో కూటమి ప్రభుత్వంలో ఉన్న పెద్దలంతా వచ్చి అధికారంలోకి రాగానే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి నేటి వరకు ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, సంక్షేమ పథకాలు అమలు కోసం నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులతో సంతకాలు సేకరణ చేస్తామని, ముఖ్యమంత్రి కి లేఖలు పంపుతామని అన్నారు, అంతేకాకుండా వాడవాడలా భవన నిర్మాణ కార్మికులు ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మెమో నెంబర్ 1214 రద్దు చేసి వెల్ఫేర్ బోర్డు నిధులు విడుదల చేయాలని 2020 సెప్టెంబర్ 7వ తేదీ నాటికి పెండింగ్లో ఉన్న వారికి తర్వాత దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిర్మాణ కార్మికులందరికీ క్లైములు చెల్లించాలని పరుగు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పిల్లలకు స్కాలర్షిప్లు గృహ నిర్మాణాలకు లోన్లు ఉచిత వైద్య సహాయం పెన్షన్స్ వంటి మిగిలిన సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ప్రమాద మరణానికి ఇచ్చే ఆర్థిక సహాయం పది లక్షలగా పెంచాలని డిమాండ్ చేశారు ,లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు, మైలవరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల్ కమిటీ సభ్యులు ఆంజనేయులు, కోటి, శ్రీనివాసరావు, గఫూర్, తదితరులు పాల్గొన్నారు

# కొత్త పెళ్లికూతురు రష్మికకు స్పెషల్ గిఫ్ట్





కొత్త పెళ్లికూతురు రష్మిక మందన్న తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండతో ఏడడుగులు వేసిన రష్మిక, సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లారు. అక్కడ సీఎం కుటుంబ సభ్యులతో ఆమె కాసేపు ఆప్యాయంగా గడిపారు. తమ వివాహ రిసెప్షన్ కు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని రష్మిక స్వయంగా సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తూ తన ఆనందాన్ని పంచుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన అర్ధాంగి గీత, ఆయన కుమార్తె నైమిషలను కలవడం చాలా సంతోషంగా ఉందని రష్మిక పేర్కొన్నారు. వారితో గడిపిన సమయం, జరిపిన సంభాషణలు చాలా మధురంగా సాగాయని తెలిపారు. ఈ కలయికలో సీఎం అర్ధాంగి గీత, రష్మికకు ఒక ప్రత్యేక బహుమతిని అందజేశారు. ఆ గిఫ్ట్ పట్ల మురిసిపోయిన రష్మిక, ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నీహారిక.. 'రాకాస' టీజర్ అదిరింది!




మ్యాడ్ ఫేం సంగీత్ శోభన్ ఫస్ట్ టైం సోలో హీరోగా.. నయన్ సారిక కథానాయికగా మెగా డాటర్ నీహారిక నిర్మించిన చిత్రం 'రాకాస' టీజర్ ను ఆదివారం సాయంత్రం రిలీజ్ చేశారు. నీహారిక.. 'రాకాస' టీజర్ అదిరింది! ఈ సారి నవ్విస్తూనే..

భయపెట్టించేలా ఉన్నారుగామ్యాడ్ ఫేం సంగీత్ శోభన్ ) ఫస్ట్ టైం సోలో హీరోగా, ఆయ్, విష్ణు విన్యాసం ఫేమ్ నయన్ సారిక కథానాయికగా మెగా డాటర్ నీహారిక నిర్మించిన చిత్రం రాకాస దీనికి మానసా శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా మరో నెల రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్‌కు రానుంది.

ఈ నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే విభిన్న శైలిలో ప్రమోషన్స్ చేస్తూ మూవీని జనంలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి వచ్చిన పోస్టర్స్, గ్లింప్స్ సినిమాపై ఓ హైప్ క్రియేట్ చేశాయి.

# అమాయకుల ప్రాణాలు బలి కావాలా?..



ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో హాలీవుడ్ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా తమ స్పందనను తెలియజేస్తున్నారు. గ్లోబల్ సింగర్ జాక్ వైట్ నుంచి హాలీవుడ్ నటుడు అవెంజర్స్ ఫేమ్ మార్క్ రుఫలో వరకు పలువురు సెలబ్రిటీలు ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ పోస్ట్‌లు చేశారు. ప్రముఖ సంగీత విద్వాంసుడు జాక్ వైట్ ఈ దాడులను తీవ్రంగా ఖండించారు. యుద్ధం వల్ల కలిగే వినాశనాన్ని ప్రస్తావిస్తూ, అమాయక ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. హాలీవుడ్ నటుడు మరియు సామాజిక కార్యకర్త మార్క్ రుఫలో స్పందిస్తూ.. ఈ దాడుల వల్ల మధ్య ప్రాచ్యంలో మరింత అశాంతి నెలకొంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మనం ఎప్పుడు యుద్ధాల కంటే శాంతికి ప్రాధాన్యత ఇస్తాం. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. అమెరికన్ నటి సుసాన్ సారండన్ స్పందిస్తూ.. ఈ దాడులను మానవతా దృక్పథంతో చూడాలని, యుద్ధం ఎప్పటికీ పరిష్కారం కాదని పేర్కొన్నారు.

# పెళ్లిపై స్పందించిన త్రిష..



దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతో పాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనం వంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో "మీ పెళ్లి ఎప్పుడు?" అనే ప్రశ్నకు త్రిష స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "చాలామంది నన్ను పెళ్లి గురించి అడుగుతుంటారు. కానీ నాకు ఒకటే సమాధానం ఉంది. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే నేను పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు," అని ఆమె తెలిపారు. త్రిష వ్యాఖ్యల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం కనిపించాయి. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను," అని త్రిష వివరించారు. తన స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేని పెళ్లిళ్లు చేసుకుని బాధపడుతున్నారని, అలాంటి జీవితం తనకు వద్దని ఆమె స్పష్టం చేశారు. ఇష్టం లేని వ్యక్తితో కలిసి నరకం అనుభవించడం కంటే ఒంటరిగా ఉండటం మేలని త్రిష అభిప్రాయపడ్డారు. ప్రేమలో పడటం కంటే తన జీవితాన్ని పంచుకోగలిగే మంచి భాగస్వామి కావాలని, తనకు నచ్చిన వ్యక్తితో సంతోషంగా జీవించడమే తన లక్ష్యమని తెలిపారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఆమె అభిప్రాయాలకు కొందరు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు వివిధ కోణాల్లో స్పందిస్తున్నారు.

# రణబాలి' పోస్టర్ వెనుక కథ..

## ఎమోషనల్ అయిన విజయ్ దేవరకొండ



టాలీవుడ్ నూతన దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న త్వరలో రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చారిత్రక చిత్రం 'రణబాలి'లో వెండితెరపై కనువిందు చేయనున్నారు. వీరిద్దరి నిజ జీవిత వివాహాన్ని పురస్కరించుకుని, చిత్ర బృందం శనివారం నాడు సినిమాలోని వారి వెడ్డింగ్ పోస్టర్‌ను విడుదల చేసింది. అయితే ఈ పోస్టర్ వెనుక ఉన్న ఆసక్తికరమైన కథను దర్శకుడు రాహుల్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ పోస్టర్ గురించి రాహుల్ వివరిస్తూ.. "దీన్ని ఒక సినిమా పోస్టర్‌గా డిజైన్ చేయలేదు. ఇది ఒక మధుర క్షణం. మన తల్లిదండ్రులు, తాతయ్యల పాత ఫోటోల్లో ఉండే సహజత్వం నాకు చాలా ఇష్టం. అందులో ఎలాంటి పోజింగులు, నటించిన నవ్వులు ఉండవు. కేవలం స్వచ్ఛమైన నిజం ఉంటుంది. రణబాలి సినిమా 1800ల నాటి కాలంలో సాగుతుంది. ఆ కాలం నాటి నిబద్ధత, గాంభీర్యం ఈ ఫోటోలో ప్రతిబింబించాలని కోరుకున్నాను" అని తెలిపారు. విజయ్, రష్మిక పెళ్లి దుస్తుల్లో సెట్‌కి వచ్చినప్పుడు, వారు కాలంలో వెనక్కి ప్రయాణించి అక్కడికి వచ్చినట్లు అనిపించిందని, వారిలో అప్పుడు కనిపించింది నటన కాదని రాహుల్ పేర్కొన్నారు. సినిమా, నిజ జీవితం ఒక్కోసారి ఇలా అద్భుతంగా కలుస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. దర్శకుడి పోస్ట్‌పై విజయ్ దేవరకొండ స్పందిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. "రాహుల్.. నీ మాటలు నన్ను ఎమోషనల్ చేశాయి. చిన్న చిన్న విషయాల్లో కూడా నువ్వు తీసుకునే జాగ్రత్త, చూపించే శ్రద్ధ నన్ను ఎంతగానో ఉత్సాహపరుస్తోంది. ఇది మన నేల కథ. గొప్ప సినిమాని అందించే ఈ ప్రయాణంలో నేను, రష్మిక నీతో పూర్తిగా ఉంటాం" అని విజయ్ రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# పెద్ది'కి డబ్బింగ్ షురూ చేసిన రామ్ చరణ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రం 'పెద్ది'కి సంబంధించి కీలక అప్డేట్‌ను అభిమానులతో పంచుకున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా డబ్బింగ్ పనులను రామ్ చరణ్ తాజాగా ప్రారంభించారు. 'ఆర్‌ఆర్‌ఆర్' తర్వాత చరణ్ నటిస్తున్న సోలో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయిడబ్బింగ్ ప్రారంభించిన విషయాన్ని రామ్ చరణ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా వెల్లడించారు.

డబ్బింగ్ స్టూడియోలో దర్శకుడు బుచ్చిబాబుతో సరదాగా గడుపుతున్న 'బిహైండ్ ది సీన్స్' (బీటీఎస్) వీడియోను ఆయన పోస్ట్ చేశారు. ఈ వీడియోలో దర్శకుడిని రామ్ చరణ్ ఆటపట్టిస్తూ, నవ్విస్తూ కనిపించారు. "పెద్ది డబ్బింగ్ స్టార్ట్స్... వాట్ ఈజ్ ఇట్" అంటూ చరణ్ ఆసక్తికరమైన క్యాప్షన్ జోడించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇటీవలే ఫిబ్రవరి 15న బుచ్చిబాబు పుట్టినరోజు సందర్భంగా చరణ్ సోషల్ మీడియాలో ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. బుచ్చిబాబు ప్యాషన్, కథలోని అంశాలను డీల్ చేసే విధానం తనకు ప్రతిరోజూ స్ఫూర్తినిస్తోందని చరణ్ పేర్కొన్నారు. తాజా వీడియోలో వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం మరోసారి స్పష్టమైంది.స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి.

# అబ్బే.. ఇంకా డాన్ లీ మీద ఆశ చావలేదు!




టాలీవుడ్ తో పాటు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ మొత్తం ఎదురుచూస్తున్న సినిమాల్లో 'స్పిరిట్' ఒకటి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో త్రిప్తి డిమ్రి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా మొదలైనప్పటి నుంచి కొరియన్ నటుడు డాన్ లీ నే విలన్ అని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతూ వచ్చింది. ప్రభాస్ – డాన్ లీ మధ్య జరిగే యుద్ధాన్ని ఏఐ ద్వారా క్రియేట్ చేస్తున్నారు ఫ్యాన్స్. ఖచ్చితంగా డాన్ లీ 'స్పిరిట్' లో భాగం అవుతారని అందరూ ఎంతో ఆశగా ఎదురుచూశారు. అయితే ఆ ఆశల మీద వంగా నీళ్లు చల్లారు. 'స్పిరిట్' లో డాన్ లీ విలన్ కాదని తేల్చి చెప్పారు. ఇటీవలే 'స్పిరిట్' లో విలన్ గా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు.అసలు 'స్పిరిట్' మొదలు కానప్పటి నుంచి డాన్ లీ పేరు సోషల్ మీడియాను షేక్ చేస్తూ వచ్చింది. ఒక కొరియన్ నటుడిని తెలుగు ప్రేక్షకులు ఈ రేంజ్ లో అభిమానిస్తారు అన్న విషయం కూడా డాన్ లీని చూశాకే అర్థమైంది. ప్రభాస్ సినిమాలో నటిస్తున్నాడు అనే ఒక్క వార్తతో తెలుగునాట అతని పేరు మారుమ్రోగిపోయింది. కానీ , చివరకు అది నిజం కాకుండా పోయింది. అయినా అభిమానుల్లో మాత్రం ఇంకా ఆశ చావలేదు. వంగా ఎలాగైనా డాన్ లీని తీసుకొస్తారని అభిమానులు ఎదురుచూస్తూనే ఉన్నారు.